ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.18.12.2024 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. 2024 భూభారతి చట్టం రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేసి, అవినీతిని నిర్మూలించి, భూ వివాదాలను పారదర్శకంగా పరిష్కరిస్తుందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి తెలిపారు.
2. ఫార్ములా ఈ రేస్ విషయంలో అవకతవకలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు రావాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.
3. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.
4. మణిపూర్ అల్లర్లు, పారిశ్రామికవేత్త గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకల విషయంలో కేంద్ర ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆరోపిస్తూ, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఈరోజు ఛలో రాజ్ భవన్ ర్యాలీ పేరిట ప్రదర్శన నిర్వహించారు.

ROR

శాసనసభలో తెలంగాణ భూభారతి సవరణ బిల్లును రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ రోజు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్యుల భూములు కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. రెవిన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి దీర్ఘకాలిక భూ వివాదాలు పరిష్కరించడానికి, భూ హక్కులు పరిరక్షించడానికి ఈ బిల్లు తెచ్చామని చెప్పారు. ఈ బిల్లు చరిత్రాత్మక మైలు రాయన్నారు. 2024 భూభారతి చట్టం రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేసి, అవినీతిని నిర్మూలించి, భూ వివాదాలను పారదర్శకంగా పరిష్కరిస్తుందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2020 ఆర్.ఓ.ఆర్ చట్టం, దాని ద్వారా వచ్చిన ధరణి పోర్టల్ కౌలు విధానాన్ని ధ్వంసం చేసి, గిరిజనులు, గ్రామీణ ప్రజలను కష్టాల పాలు చేశాయని  శ్రీనివాసరెడ్డి తెలిపారు.  ధరణి పోర్టల్ భూ వివాదాలను పరిష్కరించగపోగా, రైతులను న్యాయస్థానాల చుట్టూ తిప్పుతోందని మంత్రి విమర్శించారు. ఈ కొత్త భూభారతి చట్టం తెలంగాణ భూ పరిపాలనలో మరో శతాబ్ద కాలం పాటు మూలస్థంభంగా నిలుస్తుందని శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

MIDDAY

KTR

ఫార్ములా ఈ రేస్ విషయంలో వస్తున్న ఆరోపణలపై అసెంబ్లీలో చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  - బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు డిమాండ్ చేశారు. ఈమేరకు ఒక లేఖ రాసిన తారక రామారావు - తనపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని, అసెంబ్లీలో పారదర్శక చర్చ ద్వారా ఈ విషయాన్ని ప్రజలకు తేటతెల్లం చేయాలని కోరారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై ముఖ్యంగా తనపై కాంగ్రెస్ ప్రభుత్వం నిరాధార ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకొచ్చి ఈ ఫార్ములా రేస్ కు ఆతిథ్యం ఇచ్చి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని నిరూపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి తారక రామారావు సవాల్ విసిరారు.

PN

BRS

బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.ఏలు, ఎమ్.ఎల్.సిలు – ఎమ్.ఎల్.ఏ క్వార్టర్స్ నుంచి అసెంబ్లీకి ఆటోల్లో వచ్చి వినూత్నంగా నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో 8 లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ  వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వారు ఈ ర్యాలీకి దిగారు.  ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక వర్గ అధ్యక్షుడు తారక రామారావు మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. తెలంగాణాలో 93 మంది ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ధాక్ష్యం వల్ల జరిగాయని అన్నారు.  ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

DESK

ఐలమ్మ

రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీకి వీరనారి చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) పేరు పెడుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని  ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈ మేరకు శాసన మండలిలో బిల్ ప్రవేశ పెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రైతుల సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరును మహిళా యూనివర్సిటీకి పెట్టడం ఆనందంగా ఉందని, ఆమె చేసిన పోరాటం ఎంతోమంది మహిళలకు స్పూర్తి అని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

ఎస్.డి.పి

PRADHAN – NCMEI

కేంద్రంలో ప్రభుత్వం గత పదేళ్లలో మైనార్టీ, తదితర నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపిందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈరోజు జాతీయ మైనార్టీ విద్యా సంస్థల జాతీయ

కమిషన్ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాన్ మాట్లాడుతూ... సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళుతూ... ప్రతి పౌరుడికి జవాబుదారీగా వుందని తెలిపారు.

NSD

గవర్నర్

తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా TASA జనరల్ ఆఫీసర్ కమాండింగ్, మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు.

పిఎస్

కరీంనగర్

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ కరీంనగర్ లో వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.

పిటిసి కరీంనగర్

వరంగల్

కాగా, ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ రేపు హన్మకొండ జిల్లాలో పర్యటించనుంది. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో బహిరంగంగా విచారణ చేపట్టేందుకు ఈ సంఘం వస్తోందని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్

కార్యాలయంలో నిర్వహించే బహిరంగ విచారణకు  వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ఎస్సీ కులాల సంఘ నాయకులు అధిక సంఖ్యలో  హాజరై తమ తమ వినతులు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

పిటిసి వరంగల్

PROTEST

మణిపూర్ అల్లర్ల విషయంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకల విషయంలో కేంద్ర ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నందుకు నిరసనగా, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఈరోజు ఛలో రాజ్ భవన్ ర్యాలీ నిర్వహించారు. టి.పి.సిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్  నేతృత్వంలో ఈ ర్యాలీ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు సాగింది. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొ , కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. మణిపూర్ అల్లర్లపై విచారణ జరిపించాలని, అదానీ గ్రూప్ ఆర్థిక అవకతవకలపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

DESK

UDYAN UTSAV

సికింద్రాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 29వ తేదీ నుంచి పదిహేను రోజుల పాటు పూలు, పండ్ల తోటల పండుగ ఉద్యాన్  ఉత్సవ్ జరుగుతోంది. ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం ఈ ఉత్సవం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సందర్శకులకు  వ్యవసాయం, పండ్ల తోటల పెంపకంలో వినూత్న పద్ధతులు, సాంకేతిక అభివృద్ధి గురించిన అవగాహన పొందడానికి అవకాశం వుంది. ఈ సందర్భంగా పలు స్టాళ్లు, శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేశారు. కాగా, ఉద్యాన్ ఉత్సవ్ ప్రారంభోత్సవ సన్నద్ధతను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించారు. మిట్టి క్యాఫే అనే ఫలహార శాలను రాష్ట్రపతి

ప్రారంభించారు. వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ, జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సహకారంతో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు.

MSM

భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుకుంట గ్రామంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు ముఖ్యంగా కరెంటు, రోడ్డు, వ్యవసాయానికి సంబంధించిన పనులు త్వరితగతిన ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. ఈరోజు హార్టికల్చర్, అగ్రికల్చర్, కరెంటు, ఫారెస్ట్ అధికారులతో ఆ గ్రామంలో కల్పించవలసిన మౌలిక వసతుల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వారంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా గ్రామస్తులు కోరిన విధంగా రోడ్డు సౌకర్యం, పంటలు పండించుకోవడానికి కరెంటు సౌకర్యం, బోర్లు వేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

దిల్ రాజ్

రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ గా దిల్ రాజు గా పిలిచే వి. వెంకట రమణ రెడ్డి ఈ ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో ఈ ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల ప్రత్యేక కమీషనర్ డా. హరీష్ పుష్పగుచ్చాలతో దిల్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ రంగ ప్రముఖులు హాజరై దిల్ రాజ్ ను అభినందించారు.

ఎస్.డి.పి

COLD WAVE

అదిలాబాద్ జిల్లాలో గత రెండు రోజుల్లో 6.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా, రాష్ట్రంలో రేపు, ఎల్లుండి అక్కడక్కడ ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుందని, అదిలాబాద్, మెదక్ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో చలిగాలులు వీస్తాయని కూడా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

PN

KAVITHA

మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టులో అవకతవకలు వున్నాయని అది పారదర్శకంగా లేదని బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.సి కవిత విమర్శించారు. ఈ రోజు అసెంబ్లీ ఆవరణలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే తెలంగాణాను, హైదరాబాద్ ను ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ప్రతిపాదనలను ప్రపంచ బ్యాంకుకు పంపుతోందని అన్నారు. అభివృద్ధి పేరుతో మూసి నది ఒడ్డున వున్న నిరుపేదలను రియల్ ఎస్టేట్ వెంచర్ల కోసం ఖాళీ చేయించి, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి దిగిన ప్రభుత్వం మూసి నది అభివృద్ధి ప్రాజెక్టు కోసం భూములను సేకరిస్తున్నామని బుకాయిస్తోందని విమర్శించారు.

PN

**COLD WAVE:** Adilabad district reported lowest minimum temperature of 6.7 degrees Celsius in the last two days, Meteorological Centre said today . In a daily weather report the MET office said light to moderate rain or thundershowers is likely to occur at isolated places in the State tomorrow and day after. Cold wave conditions prevailed at isolated places in the Adilabad and Medak districts of Telangana during the last 24 hours, the report added. PN 6

**PROTEST:** State Congress leaders organised a massive 'Chalo Raj Bhavan' rally today to protest the Central government's handling of the Manipur riots and alleged financial irregularities involving industrialist Gautam Adani. The rally, led by Pradesh Congress Committee (TPCC) President Mahesh Kumar Goud began at the Indira Gandhi statue on Necklace Road and culminated near Raj Bhavan. Chief Minister Revanth Reddy, Deputy Chief Minister Bhatti Vikramarka, several ministers, MLAs, MLCs, and senior Congress leaders participated in the demonstration. Chanting slogans against Central government, the protesters condemned its stance on Manipur riots and demanded accountability regarding the allegations against popular Adani group. The Congress leaders called on Central government to address grievances of people of Manipur and ensure a thorough investigation into the allegations of financial misconduct by the group. DESK12

**ROR:** State Revenue Minister Ponguleti Srinivas Reddy introduced the Bhubharati-2024 Record of Rights (ROR) Act in the Legislative Assembly today. The law is designed to resolve longstanding land disputes, protect land rights, and overhaul the revenue system to benefit farmers and landholders across the State. Addressing the Assembly, the Minister described the Act as a historic milestone. The Bhubharati-2024 Act is expected to strengthen the revenue system, eliminate corruption, and address land disputes transparently. He criticized the 2020 ROR Act and its Dharani portal, introduced by the previous administration, for disrupting land tenure systems and causing significant difficulties for tribal and rural communities. According to the Minister, the Dharani portal not only failed to resolve land disputes forcing many farmers to seek legal remedies. Minister Ponguleti hoped the new Act would serve as a cornerstone for Telangana’s land governance for at least a century. MIDDAY13

**KAVITHA:** BRS MLC Kavitha criticised the State government for alleged discrepancies and lack of transparency regarding the Musi River beautification project. Speaking to the media on the Assembly premises today, Kavitha accused Chief Minister Revanth Reddy of attempting to "pawn Telangana and Hyderabad to the World Bank" within just one year of

coming to power. Kavitha lambasted the government for sending proposals to the World Bank for the Musi Riverfront Development Project claiming it planned to acquire land from the poor in the Musi catchment area for real estate ventures under the guise of development. PN 8

**BRS:** Bharat Rashtra Samithi (BRS) MLAs and MLCs staged a unique protest by travelling in autorickshaws from the MLA Quarters to the Assembly. The rally aimed to press for the immediate implementation of promises made to the eight lakh auto drivers during the Congress party's election campaign. Speaking to the media, BRS Working President KT Rama Rao criticised the State government for neglecting its commitments to auto drivers. He pointed to the distressing statistic of 93 suicides among auto drivers in Telangana, attributing these tragedies to government apathy. He stressed the urgent need for financial aid of 12,000 rupees to be disbursed to auto drivers, as promised. DESK 9

**KISHAN:** Union Minister and State BJP President G Kishan Reddy highlighted the NDA government's, under Prime Minister Narendra Modi, commitment to preserving and promoting India's regional languages. Addressing the media in New Delhi today, The Union Minister highlighted various initiatives undertaken by the Central government to strengthen India's linguistic diversity. He noted that India is unparalleled in its cultural and linguistic diversity, with 121 languages spoken across the country. He said the languages are repositories of India's culture, heritage, and knowledge. MIDDAY(ONLY FOR URDU) 7

**PRADHAN - NCMEI:** Union Education Minister Dharmendra Pradhan said that the Centre has uplifted the lives of the poor including the minority in the past 10 years. Speaking at the 20th Foundation Day of National Commission for Minority Educational Institutions (NCMEI) in New Delhi today, Pradhan said that the government has walked the talk of its motto - Sabka Saath, Sabka Vishwas and has been answerable to every citizen irrespective of their background. NSD 6

**UDYAN UTSAV:** A 15-day Flower and Horticulture Festival 'Udyan Utsav' will be held at Rashtrapati Nilayam, Bolarum, Secunderabad from December 29. The Udyan Utsav is being

organised to celebrate nature, promote environmental conservation and sustainability through people's participation. Visitors could make themselves aware about innovation and technological development in agriculture and horticulture by visiting thematic stalls and participating in the workshops. President Droupadi Murmu reviewed the preparation for the opening of Udyan Utsav and amenities for the visitors. She inaugurated an eatery of Mitti Café and a souvenir shop in the Visitor Facilitation Centre. The Udyan Utsav is being organised in collaboration with Department of Agriculture and Farmers Welfare, the National Institute of Agricultural Extension Management (MANAGE) Hyderabad and the Indian Council of Agricultural Research. MSM 12

**KTR:** Bharat Rashtra Samithi (BRS) Working President K T Rama Rao (KTR) has written an open letter to Chief Minister Revanth Reddy demanding a discussion in the State Assembly on the alleged irregularities surrounding the Formula-E race. In the Letter he accused the Congress government of spreading false propaganda and urged Chief Minister to bring clarity to the matter through a transparent debate in the Assembly. He stated that the Congress government had been making baseless allegations against the previous BRS government, particularly targeting him, over the Formula-E race issue. He challenged the government to bring the issue to the public domain and defended the BRS government's decision to host the Formula-E race. PN 10

**TFDC:** Film producer V Venkata Ramana Reddy, popularly known as Dil Raju, assumed charge as chairman of Telangana Film Development Corporation in Hyderabad today. He said he would strive to ensure that more Indian film industry shootings happen in Telangana. Priority will be given to promoting films from Telangana. PN

**TGTET:** Department of School Education today informed all the candidates, who applied for appearing for Telangana Teacher Eligibility Test (TGTET-2024) II that the online examinations would be held for 10 days in 20 sessions between January 2 next year till 20$^{th}$ of that month. The detailed schedule of examination is available on the website https://schooledu.telangana.gov.in. PN 5

**DAMODAR:** State Minister for Health Damodar Raja Narasimha today addressed the recent High court verdict on admissions to medical PG seats. The Minister assured people that the court's verdict would be examined thoroughly and no injustice would be done to students from Telangana. He reiterated the government's commitment to safeguarding the interests of local students and ensuring their rightful access to PG seats. Taking to social Media X, the Minister said that the government had introduced GOs 148 and 149 to ensure that non-local students, who pursued their studies in Telangana under the 15% unreserved quota, would not be eligible for local quota benefits in PG admissions. PTC SR (only for Urdu)

**HEADLINES**

1. Bharat Rashtra Samithi Working President Rama Rao demands Chief Minister for discussion in the Assembly on the alleged irregularities surrounding the Formula-E race.
2. The Bhubharati-2024 Record of Rights (ROR) Act bill introduced in the Legislative Assembly today.
3. State Minister for Health Damodar Raja Narasimha assures people that the High court's verdict would be examined thoroughly and justice would be done to students of Telangana.
4. State Congress leaders organizes 'Chalo Raj Bhavan' rally protesting Central government's handling of the Manipur riots and alleged financial irregularities involving industrialist Gautam Adani.

**ORDER**

KTR – ROR – DAMODAR —BRS - KISHAN – PRADHAN NCMEI –

**BREAK**

UDYAN UTSAV – PROTEST – KAVITHA – TFDC – TGTET - COLD WAVE - OTHER ITEMS IF ANY